# భాగం 3:

# అవతరించిన తరువాత ఆయన మానవత్వం

## యేసు కుమారుడైన దేవుడైయున్నా, ఆయన నరుడు కూడా

యేసు యొక్క దేవత్వం లేకుండ మనం సృజింపబడే వారం కాదు, మరియు ఆయన మానవత్వం లేకుండ మనం రక్షింపబడేవారమూ కాదు అని మనం అనుకున్నాం.

యేసు యొక్క దేవత్వాన్ని గురించి అనేక సంగతులను ఆలోచించాం. అది అలాగే జరగాలి. దాని అవసరం ఉంది. "ఆమెరికన్ల జీవితం మీద మత ప్రభావం ఎక్కువౌతుందా? తగ్గిపోతుందా?" అనే లెక్క తీయబడింది. జవాబిచ్చిన వారిలో 21 శాతం మతం తన ప్రభావాన్ని అధికం చేస్తుంది అని అన్నారు; 65 శాతం అది దాని ప్రభావాన్ని పోగొట్టుకొంటుంది అని అన్నారు. జార్జి గాలప్ జూనియర్, జాతీయ ఓట్ల లెక్కను నడిపించేవాడు యిలా అన్నాడు. ఆమెరికా, "బైబిలుకు సంబంధించిన విద్యా విహీనుల దేశం. గట్టి వాస్తవమేమంటే, ఆమెరికా వారిలో ఎక్కువ మంది వారేమి నమ్ముతున్నారో లేక ఎందుకు నమ్ముతున్నారో వారికే తెలియదు."[1] క్రైస్తవ్యం వారి విశ్వాసమని చెప్పుకునే వారి విషయంలో యిది నిజమైతే, క్రైస్తవ్యంతో ఏ సంబంధంలేని కోట్లకొలది జనుల సంగతి ఏమి? అవును. యేసు కుమారుడైన దేవుడు అనే సత్యాన్ని ఒప్పించే రీతిగా తెలియజేయవలసిన అవసరత ఎంతైనా ఉంది.

ఏది యెలా ఉన్నా, మనం ఎలా నరులమైయున్నామో నజరేయుడైన యేసు కూడా అలాగే నరుడైయున్నట్టు కూడా వివరించవలసిన అవసరముంది. నిజంగా శ్రమపడి శోధనను జయించి క్షమించి రక్షించేవానిని ఇంక ఏ విధంగా గ్రహింపగలం?

> కావున ప్రజల పాపములకు పరిహారము కలుగజేయుటకై, దేవుని సంబంధమైన కార్యములలో కనికరమును నమ్మకమునుగల ప్రధానయాజకుడగు నిమిత్తము, అన్ని విషయములలో ఆయన తన సహోదరులవంటివాడు కావలసివచ్చెను. తాను శోధింపబడి శ్రమ పొందెను గనుక శోధింపబడువారికిని సహాయము చేయగలవాడై యున్నాడు (హెబ్రీ. 2:17, 18).

యేసు కేవలం ఆత్మ మాత్రమే అయ్యున్నాడని – దేవుడు శరీరంతో కలిసి జీవించలేదని కొందరు బోధించారు. దానికి భిన్నంగా యేసు శరీరధారియైయున్నాడు. ఆయన ఆకలిగొన్నాడు (మత్తయి 4:2); ఆయన దప్పిగొన్నాడు (యోహాను 19:28); ఆయన అలసియున్నాడు (యోహాను 4:6). భూసంబంధమైన ఆయన శరీరం కన్నీళ్లు కార్చింది (యోహాను 11:35); చెమట కార్చింది (లూకా 22:44); మరియు రక్తం కార్చింది (యోహాను 19:34).

యేసుతోకూడ ఉన్నవారు ఆయన అసాధారణమైన మనిషియని ఎరుగుదురు, కాని ఆయన నరుడు అనే విషయంలో మాత్రం వారికి ఏ సందేహము లేదు.

---

సూచనలు

[1]Jeffery L. Sheler, "Spiritual America," *U.S. News and World Report* (4 April 1994): 48-59.